

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## చంద్రకల్ గ్రామంలోనే పశువైద్య కళాశాల నిర్మాణం

### కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు బోడి వెంకట్‌రెడ్డి

**దౌల్తాబాద్, జులై 8 ప్రభాతవార్త :** చంద్రకల్ గ్రామంలో పశువైద్య కళాశాల నిర్మాణం చేయడం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు బోడి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రా ష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్‌కు మంజూకు కాబడిన పశువైద్య కళాశాల మండల పరిధి లోని చంద్రకల్ గ్రామంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని చంద్రకల్ గ్రామంలో నిర్వించ తలపెట్టిన కళాశాల వేరే ప్రాంతంలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపి నట్లు ఆపోహ పడుతున్నారని అలాంటి తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచించిన మేరకు చంద్రకల్ గ్రామంలోనే పశువైద్య కళాశాల నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు తగిన విధంగా అక్కడ ప్రభుత్వ భూమి సైతం అందుబాటులో ఉన్నందున అక్కడే కళాశాల నిర్మాణం జరుగుతుందని అన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**షాబాద్, జూలై 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు రవిగౌడ్ అన్నా రు. సోమవారం డిప్యూటి తహసీల్దార్ మధుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ.... రైతులకు రెండు లక్షల రుణమా ఫీ, రైతుభరోసా, పంట బీమా, కౌలు రైతులకు సంవ త్సరానికి పదిహేను వవేల రూపాయల ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి న హామీ సంవత్సరానికి రూ.12వేలు, తెలం గాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాము, శ్రీశైలం, నారాయణ, రమేష్, రాజేష్, రాజు, వినయ్, రమేష్, మహేందర్, ప్రశాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

# గాడి తప్పిన ప్రత్యేక పాలన

**పారిశుద్ధ్యంపై పట్టింపు కరువు, కుక్కలు, పందులు స్వైరవిహారం**
**రెండు, మూడు నెలలుగా కార్మికులకు అందని జీతాలు**
**పంచాయతీ కార్యదర్శులకు తప్పని కష్టాలు**



కోట్‌పల్లి మండల కేంద్రంలో ఇళ్ల మధ్యనే పారుతున్న మురుగు నీరు కాల్వ



కోట్‌పల్లి కుమ్మరి కాలనీలో ఇండ్ల మధ్యన రోడ్లపై పేరుకపోయిన మురుగు నీరు

**కోట్‌పల్లి, జూలై 8,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధి లోని 18, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన పూర్తిగా గాడి తప్పింది. సర్పంచుల పదవీ కాలం ముగియడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది ప్రత్యేక అధికారులు సమయపాలన పాటించకపోగా గ్రామాల వైపు ప్రత్యేక అధికారులు కన్నెత్తి చూ డటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రదాన రోడ్లపై చెత్తాచెదారం, రోడ్లుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోయి అపరి శుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ముందే వర్షాకాలం అపరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. కోట్‌పల్లి మండ ల కేంద్రంలోని మురుగు నీరు రోడ్లపై చెత్తాచెదారంతో నీటి నిల్వలు ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుంది. పంచా యతీ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడం లేదని కుమ్మరి కాలనీ వాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. రోడ్లుపై మురుగు నీటి గుంతలో దోమలు, ఈగలు, వృద్ధి చెంది రోగాలు ప్రబలుతున్నాయి. అంతర్గత రోడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. పారిశుద్ధ్య పనులు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆసలే వానాకాలం సీజనల్ వ్యాధిన పడే అవకాశం ఉంది. మొత్తంగా పల్లెలన్ని ప్రత్యేక పాలనలో పడకేసింది అని చెప్పుకోవచ్చు కుక్కలు, పందులు, కోతులు, స్వైర విహా రంతో ప్రజలు బయటకు రావలంటే జంకుతున్నారు. వానా కాలం కావడంతో ఎక్కువగా సీజనల్ వ్యాధులు, జ్వరం, డెంగు, మల్లేరియా, వంటి జబ్బులు ప్రబలే ప్రమాదం పొం చి ఉంది. కుమ్మరి కాలనీలో చిన్న పాటి వర్షాం పడితే ము రుగు నీరు ఇల్లాలోకి చేరుతుందని పంచాయతీ కార్యదర్శికి చెప్పిన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని కాలనీ వాసులు తీవ్రంగా మండిపడ్డారు.

**పంచాయతీ జీపీ ఖాతాలు ఖాళీ**

గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం విద్యుత్తు బిల్లులు, బోరు మరమ్మత్తులు డీజిల్, కొనలేని పరిస్థితి ఏర్పాడింది. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు గత రెండు మూడు నెలల నుంచి జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో జీతాలు ఇవ్వక పోవడంతో కార్మికులు మురుగు నీరు చెత్తా తీయడానికి రావడం లేదు. మురుగు కాల్వాలు తీయడం, ప్లాస్టిక్ ఎర డం తలనొప్పిగా మారింది. పంచాయతీ కార్యదర్శులు అ ప్పులు చేసి కనీస అవసరాలు తీర్చేందుకు నానా తంటాలు పడుతున్నా పరిస్థితి నెలకొంది. పెద్ద గ్రామ పంచాయ తీలకు కొంత ఊరట ఉన్నా వెయ్యిలోపు జనాభా ఉన్న పంచాయతీల పరిస్థితి ఆద్వానంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీలకు 15, వ ఆర్థిక సంఘం స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు ముఖ్యమైన ఆర్థిక ఆధారాలు కాగా 2022, ఆగష్టు నుంచి ఎస్ఎప్సి నిధులు రావడం లేదు. ఇక జనాభా అనుగుణంగా ఒక్కొక్కరి రూ, 812, చొప్పున 15, వ ఆర్థిక సంఘం నిధులు మంజురు చేస్తొం ది. ప్రత్యేక అధికారులు వచ్చినప్పటి నుంచి అవికుడా రావడం లేదు. ఇక పెద్ద గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు, వాణిజ్య లైసన్స్ ఫీజుల గృహ నిర్మాణ ఫీజులు, కొంత ఆదాయం సమకూరుతుంది. కానీ చిన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ తప్పా ఎలాంటి ఇతర మార్గలు లేవు, ఇక వీరు నెలనెలా ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్, బోర్ల మరమ్మత్తులు, గ్రామ పంచాయతీల విద్యు త్తు బిల్లులు, విద్యుత్తు బల్బులు, డంపుయార్డుల నిర్వ హణ, గ్రామ కార్మికుల జీతాలు, పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ ఏరివేత తాగునీటి సమస్య లాంటి కార్యక్రమాలను నిర్వ హించాల్సి ఉంటుంది. అయితే వీటికి వనరులు లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రత్యేక అధికారులు కనీసం పంచాయతీల వైపు తొంగి చూసిన దాఖలాలు లేవని మం డల ప్రజలు వాపోతున్నారు. దీంతో పంచాయతీ కార్యద ర్శులకు గత ఐదు నెలల కాలంలో రూ,10, వేల నుంచి రూ,30, వేల పైగా అప్పులు చేసినట్లు సమాచారం.

**అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ**

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలల్లో పారిశుద్ధ్యం పడకేసింది. ఎక్కడ పడితే అక్కడ అంతర్గత రోడ్లు అపరి శుభ్రంగా చెత్తా చెదారం పిచ్చి మొక్కలు గడ్డితో నిండిపోయి దుర్గధం వేదజల్లుతుంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని పారిశుద్ధ్యం పనులు చేపట్టితే మంచిది లేదం టే ముందే వర్షాకాలం ప్రజలు ఆనారోగ్యానికి గురైయ్యే అవకాశం ఉందని వెంటనే అధికారులు ముందు జాగ్రత్తతో పారిశుద్ధ్యం, పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యా దులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మండల స్థాయి ప్రజావాణి ఉంటుందని,జిల్లా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మొదటిసారిగా మండలాలలో పూర్తి స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి మం డలంలో కూడా మండల కార్యలయాలలో మండల అధికారులు ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తారని ఆయన అన్నారు.నియోజకవర్గ పరిధిలో మున్సిపల్ కమిషనర్‌లు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.సోమవారం కలెక్టర్ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా విద్య,వైద్య,బిసి,గిరిజన,సంక్షేమం,విద్యుత్ ,పంచాయతీ ,ఫించన్లు,మున్సిపాలిటీ,ధరణి ,మైన్స్,భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి 122 ఫిర్యాదులు వచ్చాయని అట్టి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్య తనిస్తూ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.ప్రజా వాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,ఆర్‌డిఓ వాసు చంద్ర,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులుపాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..**



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబం ధిత అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,డిఆర్ఓ హరిప్రి యలు పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు ప్రజావాణిలో ధరఖాస్తులను కలెక్టర్‌కు అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజల నుంచి 124ధరఖా స్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం క్రింద అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటటానికి కృషి చేసి పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచా యతీలలో మొక్కలు నాటటానికి సిద్ధంగ ఉన్నట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికా రులు చేపట్టాలన్నారు. జిల్లా కార్యాలయాల్లో పనిచేసే అధిక ారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని త్వరలో అమలు చేయనున్నామని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**రూ. 500 కోట్లతో అనంతగిరి అభివృద్ధికి కృషి**

**ధారూర్,జులై 8 ప్రభాతవార్త :** రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమా ర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శుభం ఫం క్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల పరిషత్ పాలక వర్గ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అనంతగిరి టూరిజం అభివృద్ధి కోసం 500 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రధాన రోడ్లను బాగుచేసి ప్రజలకు ఇబ్బం దులు తలెత్తకుండా చూస్తామన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు గాని, ఎమ్మెల్యే ప్రత్యేక నిధులుగాని, స్పీకర్ నిధులుగాని ఉప యోగించుకుని రోడ్లు బాగాకు కృషి చేస్తామన్నారు. జాబ్ క్యాలెంటర్ను విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలు తహసీ ల్దార్ సాజిదాబేగం ఎంపిడివో నరసింహులు ఎంపివో షఫీ ఉల్లాఖాన్ ఎంఈవో బాబుసింగ్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# వీఆర్‌ఏ వారసులను కనికరించని కారుణ్యం



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్

**వికారాబాద్,జులై 8, ప్రభాతవార్త:** 61 సంవత్సరాలు పై బడిన వీఆర్‌ఏ ల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ లో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీకాంత్ మాట్లాడుతూ, గతంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్‌ఏ లకు కారుణ్య నియామకాలు చేపట్టేందుకు 81, 85 జీవో ను జారీ చేసి 16,758 మంది వీఆర్‌ఏ లకు వారసత్వ ఉద్యోగాల ను వారి అర్హతను బట్టి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ఇట్టి జీవో పై కోర్టు స్టే విధించడంతో కారుణ్య నియామకాలు చేపట్టలేదని గుర్తు చేశారు. 2023, నవంబర్ 21 న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వుల ప్రకారం జీవో 81 పై స్టే ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. కోర్టు స్టే ఎత్తివే సినా... ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి కారుణ్య నియామకాలు చేపట్ట లేదని పేర్కొన్నారు. దీంతో 61 సంవత్సరాలు పై బడిన వయస్సు గల వా రు రాష్ట్ర వ్యాప్తంగా 3,797 మంది ఉన్నారని, వయస్సుకు మించి ఆయా కార్యాలయాల్లో సేవలు అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి వయస్సు ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3,797 మంది వీఆ ర్ఏ ల వారసులకు కారుణ్య నిమామకాల ద్వారా నియామకాలు చేపట్టి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ నియామక ఉత్తర్వులు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వీఆర్‌ఏ లు, వారి వారసులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ఇప్పటి వరకు 17 మంది మనోవేధనతో మృతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసులకు కారుణ్య నియా మకాల ఉత్తర్వులు వెంటనే జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంజయ్య, జనార్ధన్, శ్రీ నివాస్, రాజు, శేఖర్, యాదయ్య, సంగమేశ్వర్, నర్సిములు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి పత్రం సమర్పిస్తున్న సంఘం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

## డెంగ్యూ,మలేరియా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** డెంగ్యూ,మలేరియా వ్యాధుల ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారు లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రజలకు సీజ నల్ వ్యాధులు రాకుండా నిరోధించేందుకు మంచి తాగు నీరు అందేలా చర్యలు తీసుకో వాలన్నారు.గురుకుల పాఠశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా, ఎక్కడా కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకునేలా అవగాహన కల్పించాల న్నారు.ఏఎన్ఎంలు తరచుగా వసతి గృహాలు,పాఠశాలల వంట గదులను సందర్శించి తగు సూచనలు చేయాలని ఆయన తెలిపారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్ వేసేందుకు చర్యలు తీసుకునేలా మున్సిపల్ పంచాయతీల ప్రత్యేక అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలు, వసతిగృహాలను వైద్య సిబ్బంది సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని,అదేవిధంగా మందులను కూడా సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా ఉత్తర్వు లు జారీ చేయాలని డీఈవోకు సూచించారు.ఈ సమా వేశంలో ఇన్‌చార్జీ అదనపు కలెక్టర్ సుధీర్,వైద్య ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పవన్ కుమార్,డిఇఓ రేణుక దేవి,ఎస్సీ, బిసి,మైనార్టీ శాఖల అధికారులు మల్లేష్,ఉపేందర్,హను మంతు రావు,మున్సిపల్ కమిషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

**అడ్డుకునేందుకు యత్నించిన మేయర్, కార్పోరేటర్లు**



మేడిపల్లి మండలం పర్వతాపూర్ సాలార్‌జంగ్ కంచలో రెవెన్యూ అధికారులు ఇళ్లను కూల్చివేస్తున్న దృశ్యం

**బోడుప్పల్, జులై 8 (ప్రభాతవార్త) :** మేడిపల్లి మండలం పర్వతాపూర్ సాలార్‌జంగ్ కంచలో సీలింగ్ భూములలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతు న్నారని రెవిన్యూ అధికారులు సోమవారం ఉదయం నకూల్చివేశారు. సాలా ర్‌జంగ్ కంచ సర్వే నెంబర్ 1, 10లలో సీలింగ్ భూములలో చేపట్టిన నిర్మా ణాలకు గతంలో నోటీసులు ఇచ్చిన అధికారులు కూల్చివేశారు. ఎమ్మార్వో హసీనా ఆధ్వర్యంలో అధికారులు సోమవారం ఉదయం ఆరు గంటలకే కూల్చివేతలు ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో అధికారులు ఇళ్లను కూల్చివేస్తున్నారని పేర్కొంటూ బిఆర్ఎస్ నాయకులు కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. స్థానిక పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డిని పోలీసులు అడ్డుకు న్నారు. బిఆర్ఎస్ కార్పోరేటర్లు కౌడె పోచయ్య, ఎంపల్లి అనంత రెడ్డి, హరిశంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు రఘువర్ధన్ రెడ్డి తదితరులను మేడ్డిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల గట్టి బందోబస్తు మధ్య కొన్ని ఇళ్ల గేట్లు, మెట్లను కూల్చివేశారు. కూల్చివేతలను అడ్డుకోవడానికి అక్కడికి వచ్చిన మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి తోపులాటలో కిందపడిపోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మా ట్లాడుతూ ప్రభుత్వం 2008లో ఈ లేఅవుట్‌ను రెగ్యులరైజ్ చేసిం దని,



సంఘటన స్థలంలో బాధితులతో మాట్లాడుతున్న ఎంపి ఈటెల రాజేందర్

అనంతరం రెవిన్యూ అధికారులు ఇది ప్రైవేట్ పట్టా భూమిగా పేర్కొం టూ ఎన్ఓసి ఇచ్చారని, మున్సిపల్ అధికారులు నిర్మాణ అనుమ తులు ఇచ్చారని పేర్కొన్నారు. అన్ని అనుమతులు తీసుకొని నిర్మిస్తున్న ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని అన్నారు. బిఆర్ఎస్ కార్పోరేటర్లపై కక్షగట్టి ఇళ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు.

**బాధితులను అండగా ఎంపి ఈటల**

పీర్జాదిగూడ పర్వతాపూర్‌లో జరిగిన కూల్చివేతల గురించి తెలిసిన వెంటనే మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితు లకు అండగా ఉంటామని అన్నారు. అన్ని అనుమతులు తీసుకొని చేపట్టిన నిర్మాణాలను కూల్చడం అన్యాయమన్నారు. బాధితులను న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని అన్నారు.



## మాజీ సిఎం వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



వైఎస్ఆర్‌కు విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించిన తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జూలై 8, ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఉమ్మడి శామీర్‌పేట మండల జడ్పీటిసి పి.బాలేశ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్‌రెడ్డిలు పేర్కొన్నా రు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగ దేవరయాంజాల్‌లోని వైఎస్ఆర్ విగ్రహంకు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ 75వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్‌తో పాటు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగ శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ మాట తిప్పని, మడిమ తిప్పని, ఓటమెరుగని మహానేత డాక్టర్ వైస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలందాసు మురళిగౌడ్, కందాల రాము, మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ల మురళిగౌడ్, మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షులు పి.లక్ష్మినారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్.హరిగోపాల్, ప్రచార కమిటీ చైర్మన్ రాంచందర్‌యాదవ్, నాయకులు ఎ.భారతమ్మ, బి.అక్షిత, టి.దర్శన్‌గౌడ్, ఎస్.దుర్గ య్య, బి.జనార్ధన్‌రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, కౌకూరు లక్ష్మణ్, మధుసూదన్‌రెడ్డి, బి.భూపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జి.బాలకృష్ణ, బల్వంత్‌రెడ్డి, నరేశ్, హర్షరెడ్డి, నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన భరతనాట్య నృత్యవిభావరి



చిన్నారుల నృత్యవిభావరిలో దృశ్యాలు

**రవీంద్రభారతి, జూలై 8 ప్రభాతవార్త :**
ప్రముఖ సాంస్కృతిక సంస్థ కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు, సంస్థ డైరెక్టర్ ప్రఖ్యాత నాట్యగురువు నిర్మలా ప్రభాకర్ నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ 42వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ శిష్యకుసుమాల భరతనాట్య నృత్యవిభావరి కనువిందుగా సాగింది. సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, ఆచార్య భట్టురమేష్, నాట్యగురువులు అంజిబాబు, భాగవతుల సేతురాం తదితరులు పాల్గొని లయన్ నిర్మలా ప్రభాకర్‌ను, ఆహుతులను మంత్రముగ్ధులను చేసిన చిన్నారి కళాకారులు ఐశ్వర్య, సంహిత, సహస్ర, అక్షర, అనన్య, హర్షిణి, జయని, లత, కృతిక, కౌశిక, కీర్తి, అద్వైత, అస్మిత, రితిక తదితర చిన్నారులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించిన దశావతారం, అష్టపది, తిల్లాన, మహేశ్వరి అంశాలలో దుర్గస్తుతి, భావములోన బాహ్యమునందున అంశాలపై చిన్నారుల ఆమోఘ ప్రదర్శనను శ్లాఘించి జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదవాడి గుండె చప్పుడు వైఎస్ఆర్

**-మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్**



అత్తాపూర్ జూలై8,ప్రభాతవార్త : పేదవాడి గుండె చప్పుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్,అని సంక్షేమంతో చరిత్రలో చెరగని ముద్ర వేశారని మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్) పేర్కొన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ ఫిల్టర్ బెడ్ చౌరస్తాలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కోరని దయానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ... రాజకీయాల్లో దివంగత మహానీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సరికొత్త చరిత్రను సృష్టించి రాజనీతిజ్ఞుడుగా నిలిచారని అన్నారు.తెలుగువారికి పరిచయం అక్కర్లేని పేరు.ఉమ్మడి ఎపి సిఎంగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించిన తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికి చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

# జ్వరం ...జాగ్రత్త..!

**-అన్ని జ్వరాలకు ఒకే రకమైన లక్షణాలు**
**-ఆసుపత్రులకు పరుగులు తీస్తున్న బాధితులు**
**-భయం వద్దు..జాగ్రత్తలే ముఖ్యమంటున్న వైద్యులు**



ఫీవర్ ఆస్పత్రిలో ఓపి కార్డు కోసం బారులుతీరిన రోగులు

**హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త**
వాతావరణంలో మార్పుల కారణంగా నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జ్వరాలన్నింటికీ లక్షణాలు ఒకేలా ఉండటంతో ఏది ఏ జ్వరమో తెలియక తికమకపడుతున్నారు.వాతావరణంలో మార్పుల కారణంగా నగరంలో టైఫాయిడ్, డెంగ్యూ,జలుబు, దగ్గు తదితర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. అలాగే కరోనా కేసులు కూడా నిలకడగా సాగుతున్నాయి. దీంతో ఏది ఏ జ్వరమో తెలియక నగరవాసులు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. వారం రోజులుగా నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వస్తున్న రోగుల్లో సీజనల్ వ్యాధుల బాధితులే ఎక్కువగా ఉంటున్నారు. ప్రస్తుతం వాతావరణంలో దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ,చిగున్‌గున్యా తదితర వైరల్ ఫీవర్ వస్తుంటాయి. తాగునీటి వనరులు, ఆహార పదార్థాలు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి.

సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ప్రధాన కారణం అపరిశుభ్రత, దోమలే. ప్రస్తుతం నగరంలో అడపాదడపా చిరు జల్లులు కురుస్తున్నందున బస్తీలు, కాలనీలలో పారిశ్య పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. మురుగు కాల్వల్లో మురికినీరు నిల్వ పేరుకుపోయి వాటి నుంచి దోమల బెడత ఎక్కువవుతోంది. దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. మరోవైపు వర్షపు నీటితో తాగునీటి వనరులు కలుషితమవుతున్నాయి. నగరంలోని బస్తీలు, కాలనీలతోపాటు శివారు ప్రాంతాలు, శివారు మున్సిపాలిటీల్లో రాత్రి పూట ఫాగింగ్ చేయాలి.ముఖ్యంగా బోడుప్పల్ వంటి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఫాగింగ్ చేయడం లేదు. ఎక్కడైన డెంగ్యూ కేసులు నమోదైతే ఆయా ప్రాంతాలకు వెళ్లి ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించాలి.రోడ్లపైన బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారాలు పేరుకుపోకుండా చూడాలి. మురుగు కాల్వల్లో పూడిక తీత చేపట్టాలి. దోమల లార్వాను తినే చేపలను (గుబూజియా చేపలు) నీరు నిల్వ ఉన్నచోట్ల వదలాలి. కానీ ఈ కార్య క్రమాలేవి సక్రమంగా జరగట్లేదు. సమస్య తీవ్రమైనప్పుడే అధికారులు హడావుడి చేస్తున్నారు. ఒకవైపు కరోనా మరోవైపు సీజనల్ వ్యాధులు వేధిస్తున్న ఈ తరుణంలోనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించాలి.

ఇంటిలోపల, ఆవరణలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఖాళీ కొబ్బరిబొండాలు, విరిగిపోయిన పెంకులు, పూల కుండీల్లో నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో నిల్వ నీళ్లను ఎప్పటికప్పుడు పారబోసి పాత్రలను శుభ్రంగా కడిగి బోర్లించాలి. ఇంటిని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి. పగటిపూటకుట్టే డెం గ్యూకు కారణమయ్యే ఏడిస్ ఈజిప్ట్ దోమ ఇంట్లో నిల్వ ఉన్న మంచి నీళ్లలో గుడ్లు పెట్టి వెళ్తుంది. ఈ దోమల వ్యాప్తిని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా భావించాలి. పాత టైర్లు, ఖాళీ కొబ్బరిబొండాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వంటింట్లో పాత్రలను ఎప్పుడూ పొడిగానే ఉంచాలి. వాటర్ కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. అలా మార్చడానికి వీలు కానప్పుడు కొన్ని చుక్కల కిరోసిన్ లేదా డీజిల్ గానీ ఆ నీటిలో కలపాలి. అనవసరమైన పాత్రల ను పెరటి నుంచి ఆటకలపై నుంచి తీసివేయాలి. మురుగు కాల్వల్లో నీరు నిలిచిపోకుండా నిత్యం పారేలా చర్యలు చేపట్టాలి. నీరు నిల్వ ఉంటే ట్యాంకులపై మూతలు బిగుతుగా పెట్టాలి. సెప్టిక్ ట్యాంకులపై మూతవేసి ఉంచాలి. చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు పారవేయాలి. దోమల ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలి. మస్కిటో కాయిల్స్ లేదా బ్యాట్లను వాడవ చ్చు.నిద్రించే చోట దమోతెరలు కట్టకోవాలి. శరీరాన్ని కప్పి ఉండేలా దుస్తులను ధరించాలి.

# భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



రామంతాపూర్‌లో మొక్కలు నాటుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

**ఉప్పల్, జూలై 8 ప్రభాతవార్త :** భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ ఎత్తున వన మహోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ ఎం.శ్రీలతరెడ్డి, గ్రేటర్ కమిషనర్ కాట ఆమ్రపాలి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బన్నాల గీత, మందముల రజితరెడ్డి, ప్రభుదాస్, బొంతు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ప్రజల సహకారం లేకుంటే విజయవంతం కావని, ప్రజలు చిత్తశుద్ధితో వన మహోత్సవంలో పాల్గొనాలని సూచించారు. వచ్చే పదేళ్లలో భారీ ఎత్తున మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. గతంలో నాటిన మొక్కలపై పిట్టలు గూళ్లు కూడా పెట్టలేదని, అటవీశాఖ ఆధ్వర్యంలో సమాజానికి మంచి చేసే మొక్కలు తీసుకుని వచ్చి పెంచుతామన్నారు. గతంలో జరిగిన విషయాలపై తాను మాట్లాడదలుచుకోలేదన్నారు. ప్రస్తుతం 60లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుల పేరుతో మొక్కలు నాటాలని ఆయన సూచించారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని అన్ని సర్కిల్‌లలో నేటి నుంచి వన మహోత్సవం చేపడుతున్నామని, నిర్ణయించిన పాయింట్ల నుంచి మొక్కలు అందజేస్తామని తెలిపారు. విద్యుత్ స్థంభాల కింద ఉన్న చెట్లు కొట్టకుండా విద్యుత్ శాఖకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. స్థంభాలు లేని ప్రాంతంలోనే మొక్కలు పెంచాలని సూచించారు. ఈసందర్భంగా నియోజకవర్గం సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ యుబిడి డా.సునందరెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, యుబిడి డైరెక్టర్ శ్రీనివాసారావు, డిప్యూటి డైరెక్టర్ చంద్రశేఖర్, వివిధ సర్కిల్ డిప్యూటి కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్విగ్గీ డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తూ ఒకరికొకరు పరిచయం...

**-ఐదుగురు యువకులు ముఠాగా ఏర్పడి బైకుల దొంగతనం**
**- రూ.35 లక్షల విలువైన 16బైకులు స్వాధీనం**



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏడిసిపి జయరాం, ఏసిపి శ్రీకాంత్ తదితరులు

**గచ్చిబౌలి, జూలై 8 ప్రభాతవార్త**
అందరూ బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన యువకులే... స్విగ్గిలో డెలివరీ బాయ్స్‌గా పనిచేసే క్రమంలో ఐదుగురు యువకుల మధ్య పరిచయం ఏర్పడింది. డెలివరీ బాయ్ జీతంతో జల్సాలు చేయలేమని దొంగతనాలకు పథకం వేశారు. హైటెక్‌సిటీ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఖరీదైన బైకు దొంగతనాలు చేయడం ప్రారంభించారు. దొంగిలించిన బైకులు మొత్తం ఓ గోడౌన్‌లో నిలువ ఉంచి, ఆంధ్రాకు తరలించే పథకం వేస్తుండగా, పోలీసుల చేతికి చిక్కారు. ఖరీదైన బైకులను చోరీ చేస్తున్న ఐదుగురు యువకులతో కూడిన ముఠాను అరెస్టు చేసిన గచ్చిబౌలి పోలీసులు వారి వద్ద నుంచి 35లక్షల విలువైన 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిసిపి జయరాం, ఏసిపి శ్రీకాంత్‌లు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా తనుకుకు చెందిన దేవకిషోర్(20), కడియాల వీరవెంకటసత్యనారాయణ(21), క్రిష్ణాజిల్లా కైకలూరుకు చెందిన బాలె దిలీప్(19)తో పాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఇద్దరు మైనర్లు కొన్ని రోజుల క్రితం నగరానికి వలస వచ్చారు. వీరు గతంలో స్విగ్గి డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్న క్రమంలో ఐదుగురి మధ్య స్నేహం ఏర్పడింది. డెలివరీ బాయ్ వేతనాలతో జల్సాలు చేయలేమని దొంగతనాలు చేసేందుకు పథకం వేశారు. దేవకిషోర్ బైక్ మెకానిక్ పని చేస్తుండడంతో ఖరీదైన బైకులు చోరీ చేయసాగారు. పగటిపూట రెక్కీ నిర్వహించి, రాత్రి సమయంలో బైకుల దొంగతనాలు చేయసాగారు. ప్రైవేటు హాస్టళ్లు, ఇళ్లు, కార్యాలయాల ముందు పార్కు చేసిన వాహనాలు, సిసి కెమెరాలు లేని ప్రదేశాలను గుర్తించి బైకులు చోరీ చేయసాగారు. రెండు నెలల వ్యవధిలోనే 16 బైకులను చోరీ చేశారు. తాళం వేసి ఉన్న బైకులను గుర్తించి హ్యాండిల్ విరగగొట్టడం, అక్కడి నుంచి బైక్‌ను తోసుకుంటూ వెళ్లి తమ స్థావరంలో దేవకిషోర్ కొత్త తాళాలు బిగించడం చేయసాగారు. ఈ విధంగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో 6, కెపిహెచ్‌బిలో 8, మాదాపూర్‌లో 1, మియాపూర్‌లో 1 బైక్‌ను రెండు నెలల వ్యవధిలో చోరీ చేశారు. దొంగిలించిన బైకులను మొత్తం కొండాపూర్ రాఘవేంద్రకాలనీలో ఉన్న ఓ గోడౌన్‌లో భద్రపరిచారు. నగరంలో సదరు బైకులను విక్రయించేందుకు ప్రయత్నించగా, ద్రృవీకరణ పత్రాలు లేకపోవడంతో ఎవ్వరూ కొనుగోలు చేయలేదు. దీంతో ఓ ట్రక్కు ద్వారా మొత్తం బైకులను ఆంధ్రాకు తరలించి, అక్కడ తక్కువ ధరకు విక్రయించాలని పథకం వేశారు. కాగా దొంగిలించిన బైకుపై ప్రయాణం చేస్తుండగా, వాహనాల తనిఖీ చేస్తున్న గచ్చిబౌలి పోలీసులకు పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా, మొత్తం 16బైకుల చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో దేవకిషోర్, సత్యనారాయణ, దిలీప్‌లతో పాటు మరో ఇద్దరు మైనర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 35లక్షల విలువైన 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, డిఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగల అరెస్టు

**కుత్బుల్లాపూర్, జూలై 8 ప్రభాతవార్త :** దేవాలయంలో చోరీకి పాల్పడి గర్భగుడిలోని గల్లాను పగలగొట్టి చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను జీడిమెట్ల పోలీసులు అరెస్టుచేశారు. జీడిమెట్లలో గల నల్లపోచమ్మదేవాలయంలో దొంగతనానికి పాల్పడ్డఇద్దరు దొంగలు తప్పించుకుని తిరుగుతున్నారు. ఈవిషయమై సమీపంలోగల సిసి కెమెరాల ఆధారంగా ఆలయంలో దొంగలనానికి పాల్పడిన వారుగా గుర్తించిన న్యూఎల్‌బినగర్‌కు చెందిన కె.సంజయ్(25), బి.ఉమేశ్(23)ను అరెస్టు చేసి వారివద్దనుండి గుడిలో నుండి దొంగిలించిన రెండువేల రూపాయలను స్వాదీనంచేసుకున్నారు.

## తలసాని కుటుంబ సభ్యులను పరామర్శించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ



తలసాని శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,జూలై 8 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. గత నెల 10వ తేదీన శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాధిక కాలనీలో శంకర్ యాదవ్ నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు చీర శ్రీకాంత్, ఆకుల నాగేశ్, శంకర్ యాదవ్ సోదరులు నరి స్ంగ్ యాదవ్, మహేశ్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్, శివలాల్ యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనల్లపోచమ్మ-మహంకాళి దేవి బోనాల ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

**మెహిదీపట్నం, జులై 08, ప్రభాతవార్త :**
కార్వాన్ నట్రాజ్‌నగర్ శ్రీ నల్లపోచమ్మ, సబ్జిమండి మహంకాళి దేవి అమ్మవార్ల బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను సోమవారం దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలకు సంబంధించిన రూ.11 లక్షల చెక్కును మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లతో కలిసి దేవాలయాల కమిటీకి అందేశారు. అనంతరం మంత్రులు మాట్లాడారు. బోనాల ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహింసుకోవాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విదంగా బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడంతో పాటు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. వీరి వెంట దేవాలయాల కమిటీ అధ్యక్షులు ప్యాట నందకిషోర్, ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, కోశాధికారి కట్ట శ్రీనివాస్, సలహాదారులు జలగరి వేణు, కట్ట నర్సింగ్‌రావు, అవుశెట్టి శ్యాంసుందర్, నీరంజన్‌బాబులు ఉన్నారు.

## బిజెపి ఎంపి,ఎమ్మెల్యేను కలిసిన బిజెపి నాయకుడు జగన్



అత్తాపూర్ జూలై8,ప్రభాతవార్త : చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన శ్రీ జగదాంబబిక మహంకాళి అమ్మవవారికి కుమ్మర్ల ఆధ్వర్యంలో తొలి బోనం వైభవంగా సమర్పించడం జరిగిందని రాజేంద్రనగర్ బిజెపి సీనియర్ నాయకులు జగన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, తల్లోజు ఆచారితో పాటు పలువురు ముఖ్యఅతిథిలకు బిజెపి నాయకులు జగన్ స్వాగతం పలికి వారితో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు.అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నేడే అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం



అమ్మవారు..



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజార్లు



మంచి నీటి సరఫరా పాయింట్లను పరిశీలిస్తున్న వాటర్‌వర్క్స్ అధికారులు హరిశంకర్, వంశీకృష్ణ

**సంజీవరెడ్డి నగర్, జూలై 8, ప్రభాతవార్త**
హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ బల్కంపేట్ ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు జరిగే కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం మొదటి రోజు సందర్భంగా అమ్మవారిని పెళ్లికూతురుగా ఆలయ అర్చకులు ముస్తాబు చేశారు. పుట్టమన్ను తీసుకొచ్చి ఎస్.ఆర్.నగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఎల్లమ్మ దేవస్థానానికి పెద్ద ఎత్తున ఒగ్గు కళాకారులు ఊరేగింపుతో ఎదుర్కోళ్ల ఉత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు పెద్ద ఎత్తున రథోత్సవం నిర్వహిస్తారు. దీంతో కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**ప్రత్యేక బస్సులు..**
అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఆర్టీసి ప్రత్యేకంగా 80 బస్సులను నడపనుంది. ఆలయం చుట్టు పక్కల ప్రధాన రహదారులు అన్నీ మూసివేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. ఈ ఆంక్షలు 10వ తేదీ రాత్రి 8గంటల వరకూ ఉంటాయని పోలీసులు తెలిపారు.

**నేటి నుంచి మూడు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు..**
బల్కంపేటలోని ఎల్లమ్మ కళ్యాణోత్సవం సందర్భంగా సోమవారం నుంచి 10వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని నగర అదనపు పోలీసు కమీషనర్ (ట్రాఫిక్) పి.విశ్వ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట కనక దుర్గా ఆలయం వైపు నుంచి సత్యం థియేటర్ మీదుగా ఫతేనగర్ వెళ్ళే వాహనాలు బల్కపేట మీదుగా అనుమతించరు. గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట కనక దుర్గా ఆలయం నుంచి సత్యం థియేటర్ మీదుగా ఎస్సార్‌నగర్ టిజంక్షన్ నుంచి ఎడమవైపు మలుపు తీసుకుని ఎస్సార్‌నగర్ కమ్యూనిటీహాల్ కూడలి నుంచి కుడివైపు మలుపు తీసుకొని బీకే గూడ, శ్రీరామ్‌నగర్ ఎక్స్ రోడ్డు మీదుగా ఫతేనగర్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జీ నుంచి బల్కపేట మీదుగా వాహనాల రాకపోకలు ఉండవు. ఫతేనగర్ బ్రిడ్జీ మీదుగా అమీర్‌పేట వైపు వెళ్ళాల్సిన వాహనాలు బల్కంపేట బేగంపేట లింకు రోడ్డు మీదుగా తాజ్ వివంతా హోటల్ నుంచి యూటర్న్ తీసుకుని గ్రీన్‌ల్యాండ్స్ మీదుగా వెళ్లాలి. గ్రీన్‌ల్యాండ్స్ బకుల్ అపార్ట్‌మెంట్స్ ఫుడ్‌వరల్డ్ వైపు నుంచి ధరంకరం రోడ్డు మీదుగా వాహనాలు అనుమతించరు. సోనాబాయి ఆలయం, సత్యం థియేటర్ నుంచి యూటర్న్ తీసుకొని ఎస్సార్‌నగర్ టి జంక్షన్, ఎస్సార్‌నగర్ కమ్యూనిటీ హాల్, బీకేగూడ, శ్రీరామ్ నగర్ మీదుగా వెళ్లాలి. బేగంపేట కట్ట మైసమ్మ దేవాలయం నుంచి లింకు రోడ్డు మీదుగా బల్కంపేట వైపు వాహనాలు అనుమతించరు.

**పార్కింగ్ స్థలాలుల..**
ఆర్ అండ్ బి కార్యాలయం, నేచర్‌క్యూర్ ఆసుపత్రి, జీహెచ్‌ఎంసి గ్రౌండ్స్, పద్మశ్రీ అపార్ట్‌మెంట్స్ నేచర్ క్యూర్ ఆసుపత్రి రోడ్ సైడ్ వైపు, ఫతేనగర్ రైల్వే వంతెన కింద, పద్మశ్రీ అపార్ట్‌మెంట్స్ నుంచి ఆర్ అండ్ బి కార్యాలయం వైపు పార్కింగ్ స్థలాలను కేటాయించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా సహాయం కోసం 90102 03626కు ఫోన్ చేయవచ్చన్నారు.

**భక్తులకు మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు..**
బల్కపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం క్యూ లైన్‌లో వచ్చేటువంటి లక్షలాది మంది భక్తులకు త్రాగునీటి సరఫరా చేసే పాయింట్లను వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, డీజీఎం వంశీ కృష్ణ, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాటాడుతూ అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు వాటర్ బాటిల్స్‌ను వాటర్ ప్యాకెట్స్‌ని అందజేస్తూ అందరికీ త్రాగునీటిని అందిస్తామన్నారు.

**నేటి నుంచి మద్యం షాపులు బంద్..**
ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేటి నుంచి రెండు రోజుల పాటు మద్యం షాపులఉ మూతపడనున్నాయి. బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా రెండు రోజుల పాటు మద్యం షాపులు మూసివేయనున్నారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్‌లు మూసివేయనున్నట్లు పోలీస్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారుల కొరడా

**నార్సింగి, జూలై 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై గండిపేట మండల రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలంలోని హిమాయత్ సాగర్ సర్వే నెంబర్ 37.లోని 1200 గజాలు, కిస్మత్‌పూర్ సర్వే నెంబర్ 132.లో ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు స్థానికులు అక్రమంగా షెడ్లు నిర్మించారు. సర్కారు భూమిని కబ్జా చేసిన విషయంను నిర్ధారించుకొని పోలీసుల బందోబస్తుతో సోమవారం ఉదయం సంఘటనా స్థలాకి వెళ్లిన రెవెన్యూ సిబ్బంది జేసీబీల సహయాంతో అక్రమ షెడ్లను తొలగించి వేశారు. అడ్డుకునేందుకు వచ్చిన వారిపై రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల జోలికి వస్తే జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు తాము విధులు నిర్వహిస్తున్నామని, తామున్నన్ని రోజులు ఎంతటి వారైనా సర్కారు భూముల వద్దకు రావద్దని హెచ్చరించారు. కబ్జాదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వ భూములు భావి తరాల అవసరాల కోసం ఉపయోగపడుతాయని, వాటి రక్షణకు తాము పూర్తి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ప్రజలు సైతం మీ చుట్టు పక్కల ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా వెంటనే మా దృష్టికి తీసుకు రావాలని, మాకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



గండిపేట మండలంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు.



## మొక్కలు నాటిన 1996-97 బ్యాచ్ విద్యార్థులు

**తలకొండపల్లి,జూలై 8, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చంద్రదనా గ్రామపంచాయతీ 1996-97 బ్యాచ్‌కు సంబందించిన విద్యార్థులు హరితహారంలో భాగంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా సుమారు 20వేల విలువగల పండ్ల మొక్కలు గ్రామ శ్మశాన వాటిక దగ్గర నాటడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మండల అభివృద్ధి అదికారి ఎంపి డివో శ్రీకాంత్ ఎంపిఓ రఘు తాజా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఓ కార్యక్రమంలో బ్యాచ్ సంబంధిం చిన ముఖ్య కారకులు బ్యాచ్ సభ్యులు ఔసలి రమేష్ శ్రీకాంత్‌రెడ్డి శివాజీ సుభాష్ ముస్లిం మల్లేష్ రాజేందర్‌రెడ్డి నరసింహ ఉదయ్ నాగరాజు గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ వివిధ పార్టీల నాయకులు మాజీ సర్పం చ్ రాములు వార్డు సభ్యులు కృష్ణవేణి యాదవ్ రాజేందర్‌రెడ్డి రాఘ వేందర్ జంగయ్య స్కూల్ ఉపాధ్యాయులు ఆనంద్ రవీందర్ రెడ్డి స్కూల్ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. రాబోయేకాలంలో ఊర్లో ఉన్నటువంటి బ్యాచులు విద్యార్థులు కూడా ఈ విధంగా కూడా మొక్కలు నాటాలని చెప్పడం జరిగింది.

## వీఆర్‌ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగ భద్రత కల్పించాలి



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం అందజేసి మాట్లాడుతున్న వీఆర్‌ఏలు

**మొయినాబాద్, జూలై 8, ప్రభాతవార్త:** 81 జీవో అమలు చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు వీఆర్‌ఏలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జీవోలో రెండు రకాల అంశాలు పొందు పరిచారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విఆర్‌ఏలు 20555 మందిని రెండు అంశాలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 61 సంవత్సరాల లోపు వీఆర్‌ఏలుగా గుర్తించింది. 61 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏలుగా గుర్తించింది. 61 సంవత్సరాల లోపు ఉన్న 16758 మందిని రెగ్యులర్ చేసింది. ఇంకా మిగిలిన 3797 మంది వీఆర్‌ఏలు వారసులకు కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇవ్వలేదు. ఇదే సమస్యలపై మంత్రులు అధి కారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో మానసిక ఆందోళ నకు గురవుతున్నారు. గత ప్రభుత్వం వీఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య నియామకాలకు అనుమతి ఇస్తూ జీవో 81,85 జారీ చేసింది. జీవో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసులకు కారు ణ్య నియామకాలు చేపట్టేందుకు అవకాశం లభించింది. 81 జీవో అనుసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వార సుల వివరాలు సిసిఎల్‌ఏ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయాలు నుంచి కలెక్టరేట్లు డేటా సేకరించడం జరిగింది. వారసుల వివరాలలో భాగంగా జీవో ప్రకారం విద్యార్హతలు సర్టిఫికెట్లు ఫ్యామిలీ నెంబర్స్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అఫిడవిట్ కుల ధ్రువీకరణ నివాస ధృవీకరణ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించి 11 నెలలు గడిచినా వీఆర్‌ఏ వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయలేదు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆంఏ జేఏసి సభ్యులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి
### -మాజీ సర్పంచ్ మోత్యనాయక్

**బొంరాస్‌పేట్,జులై8,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డిని హైదారాబాద్‌లోని అయన నివాసంలో బొంరాస్‌పేట్ మండలం బాపల్లితాండ ఉపసర్పంచ్ మోత్యనాయక్,యువనాయకులు సంతోష్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపల్లితాండకు సంబంధించిన రైతులు భూములను సాగుచేస్తున్న వారికి పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటునట్లు వారు తెలిపారు.త్వరగా భూసమస్యలను పరిష్కరించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించి రైతుభరోస వంటి పథకాలను అందించాలని కోరడం జరిగిందన్నారు.అనంతపూర్ గ్రామం నుండి పాలబాయి తాండకు నూతన బీటీ రోడ్డు మంజూరు,ప్రభుత్వం అమలు చేయనున్న రైతురుణామాఫీలో బాపల్లితాండ రైతుల బ్యాంకు రుణాలను కూడా మాఫీచేయాలని సీఎంను కోరినట్లు వారు తెలిపారు.ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని సీఎం హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## ఇంజనీరింగ్‌తో పర్యావరణ స్థిరత్వం: ఆర్‌టిఓ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఆర్‌టిఓ డాక్టర్ ఎన్.వాణి

**ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఉప్పల్ ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్‌టిఓ) డాక్టర్ ఎన్.వాణి సూచించారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో సోమవారం 'సివిల్ ఇంజనీరింగ్‌లో పర్యావరణ స్థిరత్వం' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వార ం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆన్ అడ్వాన్స్డ్ ట్రె ండ్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్‌పై బోధనాభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నారు. ఉప్పల్ ఆర్‌టిఓ వాణి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ హరిత భవన సామాగ్రీ, శక్తి సామర్థ్యం, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. పర్యావరణ భాధ్యత, ఆవిష్కరణలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్థిరమైన పద్దతులపై తాజా జ్ఞానం, నైపుణ్యాలతో సమర్థవంతంగా తయారు చేయడానికి అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ ప్రొపెసర్ వి.విజయ్‌కుమార్, విభాగాధిపతి డాక్టర్ జి.వెంకటరావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాస్ చలపతి, వివిధ సంస్థల అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యాధికారిపై మమకారం!

## ఆరోపణలు వచ్చినా నోఎంక్వైరీ
## జిల్లా ఉన్నతాధికారుల తీరుపై విమర్శలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఒక అధికారిపై ఆరోపణలు వస్తే విచారణ జరపడం ఉన్నతాధికారుల విధి. వాస్తవాలపై విచారించి నివేదిక పంపించాలి. కానీ విద్యాశాఖ ఉన్నతాధికారులు మాత్రం తమ పరిధిలో పని చేస్తున్న మండల విద్యాధికారుల గురించి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తోంది. వికారాబాద్ జిల్లాలోని ఓ మండల విద్యాధికారిపై కొంతకాలంగా అనేక ఆరోపణలు వస్తున్నాయి. అనుమతి లేని ప్రైవేటు స్కూళ్ల వద్ద లక్షల రూపాయలు దండుకున్నట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అదేమోగానీ ఇప్పటి వరకు ఉన్నతాధికారులు ఆయనకు మెమో ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదని తెలుస్తున్నది. ప్రతియేటా టెన్త్ ప్రశ్న పత్రం లీక్ చేసి ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలకు అందజేస్తుంటారని, ప్రతిఫలంగా వారి నుంచి నజరానాలు అందుకుంటారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అనుమతిలేని, నిబంధనలను పాటించని స్కూళ్లకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాజకీయ అండదండలు ఉన్న సదరు ఎంఈవో ప్రైవేట్ స్కూళ్లపై, తనకు అనుకూలంగా లేని ప్రభుత్వ టీచర్లపై ఆజమాయిషీ కొనసాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఆయన పరిధిలో చాలాకాలంగా అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. పలు స్కూళ్ల యజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఆయా పాఠశాలల వ్యవహారంపై అనేక ఫిర్యాదులు వచ్చినా చూసీ చూడనట్లు వ్యవహరించారు. పలు స్కూళ్లపై పత్రికల్లో అనేక కథనాలు వెలువడ్డాయి. ఉన్నతాధికారులు కూడా ఎలాంటి విచారణకు ఆదేశించలేదని సమాచారం. కొన్ని స్కూళ్లను టార్గెట్ చేస్తూ.. మరి కొన్ని స్కూళ్ల యాజమాన్యాలతో చనువుగా ఉంటూ అందినంత దండుకుంటున్నారు. చాలావరకు స్కూళ్ల భవనాలకు ఆనుకుని దుకాణ సముదాయాలు ఉన్నాయి. ఇలా స్కూళ్ల నిర్వహణ నిబంధనలకు విరుద్ధమంటూ కొన్ని స్కూళ్ల యజమానులను దబాయించినట్లు అందినంత దండుకున్నారని తెలిసింది. ఆయన పరిధిలో సుమారు 50 వరకు ప్రైవేటు స్కూళ్లు ఉన్నాయి. వాటిలో చాలా వరకు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. యేటా ప్రతి స్కూల్ నుంచి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. ఇక 10వ తరగతికి అనుమతులు లేకుండా తరగతులు నడుపుతూ ప్రైవేటుగా పరీక్షలు రాయిస్తున్నారు. వాటిపై కొరడా ఝులిపించడం లేదు. అక్కడా అడ్డగోలుగా వసూలు చేశారని సమాచారం.

**ఇన్చార్జ్‌లకే ఎంతకాలం?**

జిల్లాలో ఇన్చార్జ్ మండల విద్యాశాఖ అధికారులను ఎంతకాలం కొనసాగిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి ఒకేచోట ఉండటమే కాకుండా ఇటీవల అదనంగా పలు మండలాల బాధ్యతలు చేపట్టారు. దాంతోవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకవర్గం ప్రభుత్వ టీచర్లకు అండగా ఉంటూ మరో వర్గం టీచర్లను అణిచివేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని జిల్లాలో నోడల్ అధికారులకు మండల ఇన్చార్జ్ విద్యాధికారులుగా నియమించారు. మన జిల్లాలో కూడా చాలాకాలంగా తిష్టవేసిన ఇన్చార్జ్ ఎంఈవోలను తొలగించి ఇతరులకు బాధ్యత అప్పగించాలని అంటున్నారు. ఏళ్ల తరబడి తిష్టవేయడం వల్ల అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నందున వారిని తప్పించాలని పలువురు ఉపాధ్యాయులే అంటున్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

**కందుకూరు, జులై 8, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను కందుకూరు మండలంలో ఘనం గా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముక్య అథిధిగా హజరైన కాగ్రేస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతు ప్రజా సంక్షేమమే ద్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చిన మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత ప్రజల హృదయాలలో చిరంజీవిగా నిలిచి పోయారన్నారు. వారు సూచించిన నేటి సమాజానికి స్పూర్తిదాయకమని వారి అశయాల సాదనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని అదే వైఎస్ఆర్ కు అసలైన నివాలులని సూచించారు. అనాడు ఉమ్మడి రాష్ట్రంలో సిఎం వైఎస్ఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనందంగా ఉన్నారని నేడు ప్రత్యేక తెలంగాణ ఏర్పడి తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదర్, మదన్‌పాల్‌రెడ్డి, జగదీష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లులో..**



ఆమనగల్లులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తెల్గమళ్ళ జగన్

**ఆమనగల్లు, జూలై08, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఆమనగల్లు పట్టణంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ వస్పుల మానయ్యల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. రాజీవ్ చౌరస్తా సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు దావ ధనంజయ్య, ఎంఎ ఖలీల్, వస్పుల శ్రీశైలం, కృష్ణానాయక్, ఎంఎ ఖాదర్, అలీమ్, సురేష్, నాజర్, మహేశ్, ఖాదర్‌ఖాద్రి, పులికంటి మైసయ్య, గాజుల శ్రీను, మహ్మద్ రఫీ, మల్లేశ్‌నాయక్, శేఖర్‌గౌడ్, జలాల్, కాలె మల్లయ్య, గాజుల శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



తలకొండపల్లి మండల కేంద్రంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తున్న నాయకులు

**తలకొండపల్లి మండల కేంద్రంలో..**

**తలకొండపల్లి,జూలై 8, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేకర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహ న్‌రెడ్డి అంజయ్య గుప్త తలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షు డు జనార్దన్‌రెడ్డి మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండిఆరీఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మంతన్ గౌరెల్లిలో ...**

**యాచారం జూలై8,ప్రభాతవార్త :** వైఎస్ఆర్ సేవలు మరువలేనివని మంతన్ గౌరెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి కడారి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మధుకర్ నాయక్ పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో మధుకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని వృద్ధులకు చిన్నారులకు మిఠాయిలు పండ్లు ఫలాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇందిరమ్మ ఇల్లు చరిత్రలో మార్చిపోలేని కార్యక్రమం అన్నారు.మోతిలాల్ ,హరిసింగ్,తారా సింగ్,రవి,సీత రామ్,జంగా చారి,చిన్న జంగా చారి, అఖిల్ కాన్,బుచ్చయ్య,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మంతన్ గౌరెల్లిలో వైఎస్ రాజశేఖర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రోడ్డును కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు



రోడ్డును కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న గండి అంజయ్యగౌడ్

**కీసర,జులై8,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఆర్‌టిసి కాలనీలో 30 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి ఇండ్లు నిర్మిస్తున్నారని ఆర్‌టిసి కాలనీ వాసులు గండి అంజయ్యగౌడ్ నాగారం మున్సిపాలిటీలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో సర్వే నంబర్ 409,412లో గల లే అవుట్‌లో ఆర్‌టిసి కాలనీలో 30 ఫీట్ల రోడ్డు ఉందన్నారు.నూతనంగా ప్లాట్ నంబర్ 246లో 300 గజాల స్ధలంలోకి వచ్చి రోడ్డును కబ్జా చేసి ఇళ్లు నిర్మాణం చేస్తున్నారని అన్నారు.ఇట్టి ఇంటికి ఇచ్చిన పర్మిషన్ ప్రకారం ఇళ్లు కట్టకుండా రోడ్డును ఆక్రమించి ఇళ్లు నిర్మాణం చేపుడుతున్నారన్నారు.గతంలో ఫిర్యాదు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి చర్యలు తీసుకోకపోవడం వెనకాల ఉన్న ఆంతర్యం ఏమిటో అర్దం కావడం లేదన్నారు.కావున రోడ్డులో జరుగుతున్న నిర్మాణం ఆపి ఇంటి నిర్మాణం చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి కాలనీ వాసులు శంకర్,మహేందర్‌రెడ్డి,వేణుగోపాల్,రాజు,ఫిలిప్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో ఆవు మృతి

**ధారూర్,జులై 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జీడిగడ్డతండా శివారులో సోమవారం విద్యుత్‌ఘాతంతో ఆవు మృతి చెందినట్లు బాధితుడు చందర్‌నాయక్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే .. గ్రామానికి చెందిన తన ఆవులు మేపుకురావడానికి గ్రామ శివారుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్ దగ్గర ఆవు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. ఆవు విలువ సుమారు 40 వేల రూపాయలు ఉంటుందని ఆయన అన్నారు

## రైతు సమస్యలు పరిష్కరించాలి

**కందుకూరు, జులై 8, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి కిసాన్‌మోరా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల కాసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షులు కె చెన్నారెడ్డి అద్వర్యంలో నాయకులు ర్యాలీగా మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలి వెల్లి మండల తహసీల్‌దార్ గోపాల్‌కు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ అంటు మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా హామీని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు అందుతున్న రైతు బరోసా పథకం సాగుకాలం నెత్తిమీదకు వచ్చినా రైతు బరోసా పథకం జాడ లేకుండా పోయిందన్నారు. రైతులకు సాకాలంలో విత్తనాలు ఎరువులు అందించడంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అందుకునే విదంగా చర్యలు తీసుకోవాలని రైతులకు వెంటనే రుణమాఫీ అందించాలని, రైతుభందు పథకం అమలు చేయాలని, అదేవిదంగా ఫసల్‌భీమా అమలు చేయాలని, కౌలు రైతులను గుర్తించి వారికి ప్రకటించిన విదంగా రూ 12500 అందించాలని, వ్యవసాయ రంగంపైన అదారపడి జీవనం సాగిస్తున్న రైతు కూలీలను అదుకో వాలని, రైతులు పండించిన పంటలకు అదనపు బోనస్‌ను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసీ ల్దార్ స్పందిస్తు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్లేలా ఉన్నతాధికారుల అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె క్రిష్ణాగౌడ్, టి జగదీశ్వర్‌రెడ్డి, కె జంగారెడ్డి, అశోక్‌గౌడ్, నంద్సింహ్మారెడ్డి, గౌర ప్రభాకర్, ఊటు మహేందర్, భూమిరెడ్డి, కె సుధాకర్‌రెడ్డి, పాండు, వెంకట్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న కిసాన్‌మోర్చా నాయకులు

## రోడ్డు ప్రమాదంలో పైలట్ మృతి

**కీసర,జులై8,ప్రభాతవార్త:** కీసర ఔటర్ రింగు రోడ్డుపై జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి చెందిన సంఘటన సోమవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని నేరడ్‌మెట్ ప్రాంతానికి చెందిన శ్రీకరణ్‌రెడ్డి (26) బ్యాంకాక్‌లో పైలట్‌గా శిక్షణ తీసుకుంటున్నాడు. శ్రీకరణ్‌రెడ్డి సొంత గ్రామం గజ్వేల్.కాగా నగరంలోని నేరడ్‌మెట్ ప్రాంతంలో స్దిరపడ్డాడు. గత వారం రోజుల క్రితం ఇంటికి వచ్చిన శ్రీకరణ్‌రెడ్డి సోమవారం ఉదయం 4 గంటలకు యాదగిరిగుట్టకు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయలుదేరాడు. కీసర నుండి ఘట్‌కేసర్‌కు కారులో వెలుతుండగా ఔటర్ రింగ్ రోడ్డుపై అదుపుతప్పి రేలింగ్‌కి ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీధి దీపాలను కేటాయించాలని వినతి



డిప్యూటీ డైరెక్టర్ పద్మారావుకి వినతి పత్రం అందజేస్తున్న చంద్రారెడ్డి, రాజేంద్రకుమార్

**కీసర,జులై8,ప్రభాతవార్త:** వీధి దీపాలను కేటాయించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సోమవారం కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ పద్మారావుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతుందని కొత్త కాలనీలు,కొత్త లే అవుట్‌లు,కొత్తగా ఇళ్లు నిర్మించడం ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.కావున కొత్త ఎల్‌ఈడి లైట్లు సరఫరా,బిగింపు కోసం 3100 ఎల్‌ఈడి లైట్ల కొరకు ఈఈఎస్‌ఎల్ ద్వారా ఇప్పించగలరని డిప్యూటి డైరెక్టర్‌ని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్

**కీసర,జులై8,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలు, వార్డులలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పనులను సోమవారం మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జవాన్లకు రోజువారి స్లీపింగ్,చెత్త పడే ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నిర్మూళనపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మాధురి కుసుమ

**ఆమనగల్లు, జూలై08, ప్రభాతవార్త:** వేక్టర్ బోర్న్, ఎయిర్ బోర్న్ వంటి వ్యాధుల నిర్మూళనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ సమావేశపు హాలులో సోమవారం జరిగిన వ్యాధుల నిర్మూళన అవగాహన కార్యక్రమానికి ఎంపీడీఓ మాధురి కుసుమ అధ్యక్షతన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్లు మంజుల, విజయ, ఎంపీహెచ్ఓ తిరుపతిరెడ్డిలు హాజరై అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,ఐసీడీఎస్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. ఈసంధర్భంగా వైద్యులు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. చికున్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. సీజన్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని వారు సూచించారు. దోమలు, ఈగల నివారణ చర్యలు ఎప్పటికప్పుడూ చేపడుతూనే ఉండాలని తెలిపారు. అందుకు పరిసరాల పరిశుభ్రత, ప్రతి పదిఐదు రోజులకు ఒకసారి చొప్పున వాటర్‌ట్యాంకుల శుభ్రత చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా వ్యక్తిగత శుభ్రత, వాటర్ లీక్ లేకుండా జాగ్రత్తలు, నివాస స్థలాల వద్ద వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని వైద్యులు తెలిపారు.

## రైతులకు ఇచ్చిన హామిలను నేరవేర్చాలి : బిజెపి



అధికారులకు వినితపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**యాచారం జూలై8,ప్రభాతవార్త :** రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపు మేరకు బిజెపి యాచారం మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రామకృష్ణ,మురళీలకు పలు డిమాండ్‌లతో కూడిన వినపతిత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడారు....కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ఎటువంటి ఆంక్షలు లేకుండా 2లక్షల రుణమాఫీ రైతు భరోసా కింద ఎకరానికి ఖరీఫ్,రబీ కలుపుకొని 15వేల రూపాయలు వెంటనే ఇవ్వాని కౌలు రైతులకు సంవత్సరానికి రూ.15 వేలు ,వ్యవసాయ కూలీలకు 12 వేలు,వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ప్రధాన మంత్రి పంటల భీమా యోజనాను అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్,ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు గోరికర్ రమేష్,జిల్లా ఓబిసి మోర్చా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్,ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,ఉపాధ్యక్షులు పత్తి రాజు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు నాయిని పాండు రెడ్డి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు పల్లపు నరేష్,బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, లింగం,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ

**వికారాబాద్ రూరల్, జులై 8 ప్రభాతవార్త :** వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ ప్రాథమిక పాఠశాలలో 94 మంది విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు మాట్స్ చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన ఆర్థిక ఇబ్బందులతో వారి పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోవడం జరుగుతుందని అలాంటి వలస కూలీల పిల్లలందరినీ గుర్తించి మోటివేషన్ చేసి తిరిగి ప్రతిరోజు బడికి వెళ్లేవిధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి అంకితఫౌండేషన్ వికారబాద్ మండల కో ఆర్డినేటర్ బి సంజీవరావు అంగన్వాడి టీచర్లు ఎస్ఎంసి కమిటీ సభ్యులు డ్వాక్రా మహిళలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

## మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

**కడ్తాల్, జూలై 08 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలోని 14వ వార్డు గుర్లకుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజునాయక్ రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో ఫొటోలకు పూలమాలలతో నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్నిస్తూ ఆర్థిక సహాయంలో భాగంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం చేశారు. మాజీ రంగారెడ్డి జిల్లా ఎంపిటిసి ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని, ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ కుటుంబ సభ్యులందరికి మనోధైర్యం చెబుతూ అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, అలాగే మీ కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం అండ ఎప్పటికి ఉంటుందని, ప్రభుత్వ పరంగా కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యానాయక్, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, భాస్కర్‌రెడ్డి, వేణుపంతులు, సత్యంయాదవ్, హన్మానాయక్, క్యామ రాజేష్, శ్రీను, లక్ష్మణ్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**తలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు పలువురు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం రాత్రి వెల్జాల్ గ్రామానికి చెందిన తూర్పాటి వెంకటమ్మ మృతి చెందారు. సోమవారం అదే గ్రామానికి చెందిన గన్నోజు మణెమ్మ మృతి చెందింది. మృతుల కుటుంబ సభ్యులను తలకొండపల్లి మాజీ ఎంపిపి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి వెంకటమ్మ కుటుంబ సభ్యులకు 3000 మణెమ్మ కుటుంబ సభ్యులకు 4000 రూపాలయల ఆర్థిక సాయం అందజేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి 3000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ముజఫర్ రెహ్మాన్ గణేష్ యాదయ్య అజిత్ పాండు లక్ష్మణ్ జాఫర్ అభిలాష్ గౌడ్ కృష్ణయ్య పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

## అనుక్షణం పేదల సంక్షేమం కోసమే ఆరాటపడిన నాయకుడు రాజశేఖర్‌రెడ్డి



మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**కడ్తాల్, జూలై 08 ప్రభాతవార్త :** జనహృదయ నేత, మన ప్రియతమ దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో వారి సేవలను గుర్తు చేసుకుంటూ తమ ఆశయాలను కొనసాగించాలని కోరుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, నాయకులు మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ పేదల ఆశాజ్యోతి, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, కో ఆప్షన్ సభ్యుడు జాంగిర్‌బాబా, సేవాదళ్ లక్ష్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, సత్యం యాదవ్, వేణుపంతులు, జాంగిర్ అలీ, బుచ్చయ్య, హన్మనాయక్, శంకర్, యాదయ్య, బాలరాజు, జవహర్, శ్రీను, రమేష్, శేఖర్, సేవ్య, క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల టౌన్ అధ్యక్షులు హీరాసింగ్, భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్‌బాబా, రాజేందర్‌గౌడ్, తులసిరామ్, ప్రవీణ్‌గౌడ్, మహేష్, మల్లేష్, హరి, సక్రు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మేడ్చల్, జూలై 8. ప్రభాతవార్త :** డ్రగ్స్ సేవిస్తున్న వారిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలో కొంత మంది గంజాయి సేవిస్తున్నట్లు విస్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా పట్టణానికి చెందిన కొంత మంది వ్యాపారులు రాజస్తాన్ నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసి గంజాయి సేవిస్తుండగా పట్టుపడ్డారు. దాడుల్లో 12 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

## ఘనంగా వనమహోత్సవం

**మేడ్చల్, జూలై 8. ప్రభాతవార్త :** వన మహోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలో విద్యార్థులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పివి, లక్ష్మమ్మ పాఠశాలల విద్యార్థులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి కుమార్ యాదవ్, సంతోష్ గౌడ్, పాఠశాల యాజమాన్య సభ్యులు రామేశ్వర్‌రెడ్డి, నర్సింహ గౌడ్, అంజనేయులు, రాజేందర్‌రెడ్డి, ముల్క గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్సార్



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్, జూలై 8, (ప్రభాతవార్త) :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన చూపిన దారిలోనే ప్రజా సేవకై ముందుకు వెళుతున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలిలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైస్సార్ 75వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.డి. ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమాకి స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేసి ఆయన సాధించిన విజయాలను స్మరించుకున్నారు. అనంతరం ఇబ్రహీం ఆధ్వర్యంలో పట్టణంలోని కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్ పరిపాలన తమకు తరాలకు ఆదర్శంగా నిలిచిందని, ఆయన తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ, 104, ఉచిత విద్య, వైద్యం, 108 వంటి సంక్షేమ పథకాలతో చాలా కుటుంబాల్లో వెలుగులు నింపిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా 108 ద్వార ఎంతో ప్రాణాలు నిలబడ్డాయన్నారు. ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిన నేతగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. వైఎస్సార్ పాలనలో సుఖసంతోషాలతో ఉన్న ప్రజలు కేసీఆర్ పాలనలో అష్టకష్టాలు పడ్డారని, కానీ ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఎస్సార్ పాలనను తీసుకువచ్చి ప్రజల కష్టాలు తీర్చుతున్నారని ఆయన కొనియాడారు. వైఎస్సార్ హాయంలో పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, కేశంపేట మండలంలోని ఒకే గ్రామానికి 400 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారంటే ఆయన పాలనను అర్థం చేసుకోవచ్చని అన్నారు. వైఎస్సార్ పాలనలో అనేక అభివృద్ధి సంస్కరణలు, రాజకీయ సంస్కరణలు తీసుకువచ్చారని, పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... వైఎస్సార్ సేవలు చిరస్మారణీయమని ఆయన అందించిన పాలనలో బీద ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. వైఎస్సార్ పాలన దేశానికే ఆదర్శంగా నిలించదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, కొప్పునూరి ప్రవీన్‌కుమార్, లింగారెడ్డిగూడ ఆశోక్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో..

**ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో సోమవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని నిర్వహించారు. గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహేశ్‌గౌడ్‌తో పాటు నాయకులు పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాళ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ సీఎంగా పేద ప్రజలకు సేవలందించి రైతు ఋణమాఫీ, వైఎస్ఆర్ అభయహస్తం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, ఇందిరమ్మ, విద్యార్థుల ఫీజు రియం బర్స్‌మెంట్, 108 అంబులెన్సు, 104 ద్వారా వైద్యం తదితర పథకాలను అమలు చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు నానవత్ రూప్‌సింగ్‌నాయక్, వేముల మమతగౌడ్, బద్దం గోపాల్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు మెట్టు రమేశ్, ఎస్‌టీ సెల్ మేడ్చల్ ని॥ అధ్యక్షులు నానవత్ సురేశ్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు పైళ్ల లతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్ గౌడ్, చిలుగూరి భాస్కర్, నాయకులు వేముల గోవర్దన్ గౌడ్, తాటికొండ మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్ తదితరులు



మహేశ్వరంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

### వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

**మేడ్చల్, జూలై 8. ప్రభాతవార్త :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్‌లోని ఆయన విగ్రహనికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ మున్సిపల్, మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు మహేష్, దేవ, చాపరాజు, నాయకులు నర్సింహారెడ్డి, సత్యనారాయణ, రవి ముదిరాజ్, నాగభూషణం, సంతోష్ ముదిరాజ్, బాలమల్లేష్ ముదిరాజ్, దుర్గం వెంకటేష్, రామస్వామి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ జయంతి



మేడ్చల్‌లో వైస్ ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను అన్ని నియోజకవర్గాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీలు, పట్టణ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు జయంతి వేడుకల్లో పాల్గొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. స్థానికంగా మహేశ్వరంలోని నియోజకవర్గంలోని మహేశ్వరం, కందుకూర్, తుక్కుగూడ, ఆర్కెపూరం, బడంగ్‌పేట ప్రాంతాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన జయంతి వేడు కల్లో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపా భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కాకిశ్వర్ ముది రాజ్, బడంగ్‌పేట, మీర్‌పేటలో జరిగిన కార్యక్రమాల్లో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, వేరువేరుగా జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. షాద్‌నగర్, ఇబ్రహింపట్నం, చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే లు మల్‌రెడ్డి మల్లారెడ్డి, ఈర్లపల్లి శంకర్, కాలె యా దయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొని వైఎస్ఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ప్రజావాణికి 110 ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 110 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ శశాంకతో పాటు అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, భూపాల్ రెడ్డి, డీఆర్‌వో సంగీతలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేసి, తదనంతరం పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపించడం జరుగుతుందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట, వెంట పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టడం చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఒకవేళ వినతులు పరిష్కారం కానట్లయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకుని రావాలని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఉదయం 10:30 గంటలకు జిల్లా అధికారులు, మండల అధికారులు, మున్సిపల్ అధికారులందరు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహేశ్ హత్య సూత్రదారులను అరెస్ట్ చేయాలి

**ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మాజీ ఎంపిటిసి సభ్యులు-మాలమహానాడు మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దం మహేశ్ హత్య కేసులో ప్రధాన హంతకులను అరెస్ట్ చేయాలని హతుని కుటుంబసభ్యులు, మాలమహానాడు నాయకులు సోమవారం మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజారెడ్డికి ఫిర్యాదు చేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధానకార్యదర్శి బైరి రమేశ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, చిప్పల నర్సింగ్‌రావు, బూడిద నాగరాజు, కల్లూరి సంజీవ, బిక్షపతి, శ్రీనివాస్, ఆనంద్‌తో పాటు హతుడు మహేశ్ తల్లి గద్దం మైసమ్మ, తమ్ముడు విఠల్, అక్కలు డీసీపీని కలిసి కుట్ర పన్నిన ప్రధాన సూత్రధారి మల్లేశ్‌నే అరెస్ట్ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 15న మాజీ ఎంపిటిసి మహేశ్‌ను దారుణంగా హత్య చేసి డంపింగ్‌యార్డులో జేసీబీతో బొంద తీసి పాతిపెట్టడం దారుణమని వారు వాపోయారు. మహేశ్ హత్యపై ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్‌పై ఫిర్యాదు చేస్తే ఏలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన అనుచరులను పట్టుకొని నిందితులుగా చూపారని, ఈకేసులో ఏలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసును పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. భూతగదాతోనే మహేశ్ హత్య గావింప బడ్డారని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి నిర్ధారించారని, మహేశ్‌కు కౌన్సిలర్ మల్లేశ్‌కు భూతగదా ఉందని మల్లేశ్‌ను వదిలిపెట్టి ఆయన అనుచరులను రిమాండ్ చేశారని పేర్కొన్నారు. ఈకేసును నీరు గార్చేందుకు రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానం కల్గుతుందని సక్రమంగా విచారణ జరిపి అసలు ప్రధాన సూత్రదారులను అరెస్ట్ చేయాలని వారు డీసీపీని కోరారు.



మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజకు ఫిర్యాదు చేస్తున్న మహేశ్ కుటుంబసభ్యులు, మాలమహానాడు నాయకులు



వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్ఆర్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్

**షాబాద్, జూలై 8, ప్రభాతవార్త :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం షాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైఎస్ఆర్ పరిపాలన ముందు తరాలకు ఆదర్శంగా నిలిచిందని, ఆయన తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ, 104, ఉచిత విద్య, వైద్యం, 108, రైతులకు ఉచిత కరెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలతో చాలా కుటుంబాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ముఖ్యంగా 108 ద్వారా ఎంతోమంది ప్రాణాలు నిలబడ్డాయన్నారు. ప్రజలకు అందించిన సేవలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని, ఆయన అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు వెంకటరెడ్డి, చేవెళ్ల స్వామి, మల్లేష్, జనార్ధన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, ఆంజనేయులుగౌడ్, ఖుద్దూస్, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, కిషోర్, మాణిక్యం, గౌరీశ్వర్, వెంకటయ్య, గోపాల్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## చేవెళ్లలో వైయస్సార్ జయంతి వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు

**చేవెళ్ల, జూలై 8 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో దివంగత వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వైయస్సార్ 75వ జయంతి సందర్భంగా సోమవారం చేవెళ్ల కాలె యాదయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైయస్సార్ చేసిన సేవలు ప్రజలు మరులేరని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి గుండాల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మండల ఓబీసి సెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రభాకర్, జనార్ధన్, మాణిక్యం, నరేందర్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు..

## గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు ఇళ్లపట్టాలు ఇవ్వాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల, జూలై 8 ప్రభాతవార్త :** గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు ఇళ్లపట్టాలు ఇవ్వాలి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి అధ్యక్షతన ఇండ్ల పట్టాల కోసం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలోని 75వ సర్వే నెంబర్‌లో గత 16 నెలలుగా ఇళ్లు లేని నిరుపేదల గుడిసెలు వేసుకుని నీళ్ల లేకుండా కరెంట్ లేకున్నా వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, జిల్లా ఎఐటియూసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికెఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుధీర్, చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎండి.మక్బుల్, డాక్టర్ శౌరీలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఎఐటీయూసి మండల అధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి శివయ్య, రఘు, నారాయణ, మధులత, విజయమ్మ, జయమ్మ, ఆనందం, యాదగిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటేష్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ యువనాయకులు కార్తీక్‌రెడ్డి

## చేవెళ్ల సీనియర్ జర్నలిస్టుకు కార్తీక్‌రెడ్డి పరామర్శ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూలై 8 ప్రభాతవార్త :** చేవెళ్ల సీనియర్ జర్నలిస్టు(వార్త రిపోర్టర్) బేగరి వెంకటేష్ సతీమణి మరణించిన విషయం పాఠకులకు విధితమే. సోమవారం బీఆర్ఎస్ యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి వెంకటేష్ స్వగృహానికి విచ్చేసి వెంకటేష్‌ను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వెంకటేష్ సతీమణి సంగీత మృతికి గల కారణాలను అడిగి తెలుసున్నారు. ధైర్యంగా ఉండుమని వెంకటేష్‌కు చెప్పారు. కార్తీక్‌రెడ్డి వెంట రాష్ట్ర కనీస వేతనాల మాజీ చైర్మన్ పులుమామిడి నారాయణ, మండల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపిటిసి ఎల్లయ్య, నాయకులు ప్రకాష్‌గౌడ్, అబ్దుల్ గనీ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా హనుమంతరెడ్డి

**శంషాబాద్, జూలై 08 ప్రభాతవార్త :** కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) తెలంగాణ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా శంషాబాద్ మండలం శంకరాపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మల్‌రెడ్డి హనుమంతరెడ్డి ఎంపికయ్యారు. కార్యనిర్వాహక సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఐని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సిఎస్ఐని బలోపేతం చేయడం ద్వారా గుండె సం బంధిత వ్యాధులు బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమంతరెడ్డి వివరించారు.

## శంషాబాద్‌లో ఘనంగా వైస్సార్ జయంతి వేడుకలు



**శంషాబాద్, జూలై 08 ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను శంషాబాద్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని శంషాబాద్ హిందూ వికాస్ గణేష్ ఉత్సవ్ కమిటీ అధ్యక్షుడు దేవిరెడ్డి రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శారదావిద్యామందిరం జ్ఞాన సరస్వతి విద్యామందిర్ నందు 900 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సబ్జి రాజు పృథ్వీ సుబ్బరాజు లవకుశరెడ్డి లక్ష్మణ్ చంద్రశేఖర్‌రెడ్డి శ్రీకాంత్ ప్రవీణ్ సిద్దు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడికి యత్నం

**ఇబ్రహీంపట్నం, జూలై 8, ప్రభాతవార్త:** ఎనిమిదేండ్ల బాలికపై 55 ఏండ్ల వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడిన సంగటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని తులేకలాన్ గ్రామానికి చెందిన బోడ నర్సింహ్మ (55) అనే వృద్ధుడు అదే గ్రామానికి చెందిన ఓ ఎనిమిదేండ్ల బాలికకు చాక్లెట్ ఆశ చూపి తన ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. వెంటనే చిన్నారి కేకలు వేయడంతో నర్సింహ్మ అక్కడి నుండి పరారయ్యాడు. బాలిక తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితునిపై ఫోక్సో చట్టం క్రింద కేసునమోదు చేసి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. బాలికను చికిత్సకోసం హైదరాబాద్‌లోని అసుపత్రికి తరలించారు. నిందితునికి కఠినంగ శిక్షించాలని నాయిబ్రాహ్మన సంఘం నేతలు పోలీసులను కోరారు. నిందితునిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అదేవిదంగా గ్రామల్లో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైన ఉపేక్షించేదిలేదని ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు తెలిపారు.